
# వివాహ వేడుకల్లో పాల్గొన్న మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి



**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆయన, దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎల్లప్పుడూ కుటుంబ సభ్యుల్లా కలిసి ఉంటానని ప్రశాంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

- ఇండీ పప్పీ అడాప్షన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కమిషనర్ శరత్ చంద్ర.




**దశ, నల్గొండ:** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నల్గొండ నగరానికి మెరుగైన ర్యాంకు సాధించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని నల్గొండ మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకంగా సిటిజన్ ఫీడ్‌బ్యాక్‌పై దృష్టి సారించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని సూచించారు. అదేవిధంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా నిర్వహించనున్న ఇండీ పప్పీ అడాప్షన్ కార్యక్రమంపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రతి వార్డులో ఇండీ పప్పీల వివరాలు సేకరించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఇండీ పప్పీలను దత్తత తీసుకునే వారికి అడాప్షన్ సర్టిఫికెట్ అందజేయడంతో పాటు పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. సమావేశంలో సంబంధిత అధికారులు, మేప్మా సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



**దశ ఓయూ :** మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాచారం సీఐ ధనుజయ గౌడ్ అన్నారు. నాచారం పీఎస్ పరిధి వి ఎస్ టి కాలనీ లో ఎస్ ఎస్ యువసేన మరియు కాలనీ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రజా అవగాహన సదస్సులో పాల్గొన్న సీఐ ధనుజయ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ నంబరు డయల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల మాదాలు, మహిళల భద్రత మరియు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యువత మరియు మహిళలు సమాజ నిర్మాణంలో బాధ్యతయుతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో చెక్ పోస్టు తనిఖీ

- చేసిన జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు

**దశ, మెదక్ :** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అప్రమత్త చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా తూప్రాన్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్టును ఆయన స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పండుగ నేపథ్యంలో జిల్లా సరిహద్దుల గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ముఖ్యంగా పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే అనుమానాస్పద వాహనాలను తప్పనిసరిగా తనిఖీ చేసి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువుల రవాణా తనిఖీల్లో సమన్వయం కోసం వెటర్నరీ సిబ్బంది కూడా నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# సరస్వతీ నిలయంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం

- విద్యారంగ అభివృద్ధిలో రాజీపడబోమన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి.




**దశ, ఇబ్రహీంపట్నం:** విద్యాకాంతులు విరాజిల్లేలా ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని, విద్యారంగ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో రూ.3.35 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దకాలంగా జూనియర్, డిగ్రీ కళాశాల తరగతులు ఒకే ప్రాంగణంలో షిఫ్ట్‌ల వారీగా నిర్వహించడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో సమస్యలు పరిష్కారమయ్యాయని పేర్కొన్నారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులు, ల్యాబ్‌లు, క్రీడా ప్రాంగణం తదితర సదుపాయాలను పరిశీలించిన ఎమ్మెల్యే, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత పదేళ్లలో పాలకుల నిర్లక్ష్య ధోరణి కారణంగా నియోజకవర్గ అభివృద్ధి నిలిచిపోయిందని, ఈ డిగ్రీ కళాశాల నిర్మాణ పరిస్థితులే అందుకు నిదర్శనమని విమర్శించారు.

దేశంలోనే ఎక్కడా లేని విధంగా విద్యారంగ అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఆరుట్లలో పబ్లిక్ స్కూల్, ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా స్కూల్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ వంటి సంస్థల ఏర్పాటు ద్వారా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు తెలంగాణ నేటి విద్యార్థుల చేతుల్లోనే ఉందని, ఆధునిక ప్రపంచ అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ విద్యాసంస్థలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని "రైజింగ్ తెలంగాణ"లో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా హాల్ టికెట్లు పంపిణీ చేశారు.

**ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సు.**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురుకుల విద్యాపీఠ్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగా రెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలోని సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, తల్లిదండ్రులకు కల్పించాల్సిన అవగాహనపై ఎమ్మెల్యే వారికి వివరించారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉత్తమ ఫలితాలు సాధన, ఆధునిక బోధన విధానాలపై విద్యానిపుణులు ప్రజాప్రతినిధులతో చర్చించారు.



# జాన్సన్ రెడీ మిక్స్ ప్లాంటును మూసి వేయడంతో రోడ్డున పడ్డ కార్మికులు

- పోరాడుతాం కార్మికులకు న్యాయం జరిగే వరకు!
- టి.సత్య ప్రసాద్ బాబు, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి

**దశ ఓయూ :** నాచారం పారిశ్రామిక లో ఉన్న (PRISM) జాన్సన్ లిమిటెడ్ రెడీ మిక్స్ ప్లాంట్ కార్మికులకు సంఘీభావం తెలిపిన ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్ బాబు బుధవారం రెడీమిక్స్ ప్లాంట్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించి సంఘీభావం తెలియజేయటం జరిగింది. రెడీమిక్స్ యజమాన్యం అక్రమంగా మూసివేయడంతో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులు రోడ్డున పడ్డారు, కార్మికులకు ఎలాంటి పరిష్కారం చేయకుండా రెడీమిక్స్ ప్లాంట్ అమ్మేందుకు ప్రయత్నిస్తుందని వారు ఆరోపించారు.

ఈ సందర్భంగా టి. సత్య ప్రసాద్ బాబు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రెడీమిక్స్ లో పనిచేస్తున్న కార్మికులు గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు రెడీమిక్స్ ప్లాంట్ ను అక్రమంగా మూసివేసి, విక్రయించేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తుంది , పరిశ్రమ మూసివేతకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలు పాటించకుండా కార్మికులను దూర ప్రాంతాలకు బదిలీ చేయడం ద్వారా అన్యాయం చేస్తున్నారని వారు డిమాండ్ చేశారు. పరిశ్రమ మూసివేతకు రెండు నెలల ముందుగా కార్మికులకు మరియు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చి ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని కార్మిక చట్టాలు చెబుతున్నప్పటికీ, ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెడీమిక్స్ ప్లాంట్ ను మూసివేత చర్యలు చేపట్టడం పూర్తిగా చెట్టు విరుద్ధమని వారు అర్పించారు. ప్రభుత్వం మరియు లేబర్ కమిషనర్ వెంటనే స్పందించి యాజమాన్యంతో చర్చించి కార్మికులు చేస్తున్న న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా చెయ్యాలని వారు కోరారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఏఐవైఎఫ్ ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షుడు వికాస్ రెడ్డి, రెడీమిక్స్ ప్లాంట్ కార్మికులు నరసింహ, బుల్ ప్రధాన్, వెంకట్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ



**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ 11వ వార్డులో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామివారి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులతో కలిసి ప్రశాంత్ కుమార్ రెడ్డి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రబిందువులని, దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఆలయ పునర్నిర్మాణంతో భక్తులకు మరింత సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, బీఆర్ఎస్ నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్పీఐ (ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీలు రద్దు

- రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్




**దశ, హైదరాబాద్ :** భారత రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ ఎ) తెలంగాణ రాష్ట్ర కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలను జాతీయ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే ఆదేశాల మేరకు రద్దు చేస్తున్నామని జాతీయ కార్యదర్శి పేరం నాగేశ్వర్ రావు గౌడ్ తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ పటిష్టత కోసం వచ్చే జూన్ మొదటి వారంలో సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో రాందాస్ అత్వాలే తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన నూతన కమిటీ ని ప్రకటిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం

- ఎన్.టి.ఏ రద్దు చేయాలి : VJS రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్..




**దశ ఓయూ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీట్ పరీక్ష గత 22 లక్షల మంది విద్యార్థుల కలలను చిన్నాభిన్నం చేస్తోందని, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవుతూ వరుస పేపర్ లీకేజీలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఏ) ను తక్షణమే రద్దు చేసి, పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని విద్యార్థి జన సమితి (VJS) రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన లీకేజీల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా అయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పరీక్షల నిర్వహణపై రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి, మొత్తం వ్యవస్థను ఎన్.టి.ఏ చేతుల్లో పెట్టడంతో పారదర్శకత పూర్తిగా దెబ్బతిందని, ఫలితంగా వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో 2024లో జరిగిన నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా మళ్లీ అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్.టి.ఏ ను రద్దు చేసి, ప్రవేశ పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




# డబుల్ ఇంజన్ సర్కార్ల పరిస్థితి ఏందో తేటతెల్లమైంది





❖ యువతకు బీజేపి పార్టీ కేంద్రంలో ఉన్నా. రాష్ట్రాలలో ఉన్నా. మోసమే

❖ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**దశ, ఖమ్మం :** డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల బీజేపి పార్టీ నాయకులకు ఉపాధి దొరుకుతుంది కానీ, దేశ యువతకు మాత్రం ఉపాధి దొరకదని అంతామోసమే జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గం జీళ్లచెరువు గ్రామంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ మధ్య NEET పరీక్ష నిర్వహిస్తే, బీజేపి పాలిత రాష్ట్రాలు రాజస్థాన్, మహారాష్ట్రలో 42 గంటల ముందే పేపర్ లీక్ చేస్తే, ఆ పరీక్ష రద్దైన కారణంగా దేశ వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదు, నిందితులపై చర్యలు లేవు. ఈ పేపర్ లీకేజి వ్యవహారంలో ఎంత పెద్దవారు ఉన్నా వారిపై వెంటనే విచారణ చేసి, నిందితుల మీద చర్యలు తీసుకుని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



**దశ, పినపాక:** ఎలాంటి కటింగ్‌లు లేకుండా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని BRS పార్టీ పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని అధికారులు, రైస్ మిల్లర్లు కలిసి రైతుల వద్ద క్వింటాకు 5 నుండి 6 కేజిల ధాన్యం తరుగు పేరుతో కటింగ్ చేస్తున్నారన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు స్పందించి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రైల్వేలైన్ కోసం రేపు గ్రామసభ

**దశ, మణుగూరు:** భద్రాద్రి పవర్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా నిమిత్తం నూతనంగా నిర్మించే రైల్వేలైన్ కొరకు నేడు సమితిసింగారం గ్రామంలో గ్రామసభ నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి భద్రాచలం డివిజన్ భూ సేకరణ అధికారి, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మణుగూరు తహసిల్దార్‌కి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. నేడు అనగా గురువారం సమితిసింగారం గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజల భాగస్వామ్యం ఉండేలా ఏర్పాటు చేయనున్నారు. రైల్వేలైన్ నిర్మాణం కోసం భూ సేకరణ చేయడంతో పాటు నిర్వాసితులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తారనే దానిపై చర్చ జరగనుంది. సమితిసింగారం గ్రామంతోపాటు ప్రభావిత గ్రామాల ప్రజలను కూడా ఇందులో భాగస్వాములు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కావునా ఆయా ప్రభావిత గ్రామాల ప్రజల గ్రామసభలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మణగూరు మండల తహసిల్ధార్ అద్దంకి నరేష్ కోరారు.



## మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలిపిన ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు

**దశ, కొత్తగూడెం:** కొత్తగూడెం నియోజకవర్గంలో చుంచుపల్లి మండలం పెనుగడప ఉమ్మడి గ్రామపంచాయతీలోని ములుగుగూడెంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ గృహాలను బుధవారం DCC అధ్యక్షులు తోట దేవిప్రసన్న ప్రారంభించారు. అనంతరం పాల్వంచ మండలం ఉలవనూరు గ్రామాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ గృహాలను ఆమె రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్దానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కొడుకును వెంటనే అరెస్ట్ చేయాలి



**దశ, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా BRS పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా BRS పార్టీ మండల నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను మైనర్ బాలికపై చేసిన అత్యాచారం పై నమోదైన ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, అదే విధంగా అతనికి చట్టపరయమైన కఠిన శిక్ష విధించాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని ఈ ఫోక్సో కేసు విషయంలో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొమ్ము కాయడం సరికాదని ఇప్పటికైనా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, గట్టు మల్ల సర్పంచ్ బట్టు కనకరాజు, మాజీ సర్పంచులు కోరమ్ చంద్రశేఖర్, తాడూరి రజాక్, ప్రశాంత్ నగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, బిఆర్ఎస్ నాయకులు గడ్డిగుట్ట వెంకటేష్, ఉప సర్పంచ్ బట్టు రవి, కల్లు గడ్డ సురేష్, మాజీ ఉపసర్పంచ్ వినోద్, హుస్సేన్, చిన్న నాయక్, బోడ బాలు, రేగల రమేష్ ,మల్లేష్, పాపిడి పోయిన సంతోష్, సంపత్, బోసు శివ, రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## విద్యా ప్రమాణాల పెంపుదలకు చర్యలు

❖ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



**దశ, మెదక్ :** కస్తూర్బా గాంధీ పాఠశాలలో రూ.42 లక్షలతో అదనపు గదులు విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్న పేట కస్తూరిభా గాంధీ పాఠశాల లో సమగ్ర శిక్ష అభియాన్ నిధులతో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో రూ.42 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదులు, డార్మిటరీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులకు విశాలమైన తరగతి గదులు, వసతి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

ముఖ్యంగా హాస్టల్‌లో ఉండే బాలికలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు మౌలిక వసతులు అవసరమయ్యాయని, ఈ పనులు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పావని గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు శ్రీధర్, శ్రీనివాస్, ఉప సర్పంచ్ సద్దాం హుసేన్, నాయకులు కిష్టయ్య, శివయ్య, అంజి, హీరోలాల్, ప్రవీణ్ గౌడ్, ప్రసాద్ గౌడ్, నాని, సుఫీ,ఖలీం తోపాటు తహసీల్దార్ సతీష్, పీఆర్ ఎఇ శ్రీకాంత్ పాఠశాల ఎస్ ఓ బాల లక్ష్మి, మమత పాల్గొన్నారు.



## ప్రతి కుటుంబంలో విద్యతోనే మార్పు

❖ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ పసుపులేటి వీరబాబు

**దశ, కొత్తగూడెం:** విద్యా వారోత్సవాలు సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో జరిగిన విద్యావారోత్సవాల కార్యక్రమంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని అలాగే విద్యార్థుల కోసం నూతన విద్యను ప్రవేశపెట్టి విద్యతోనే మార్పు అని ప్రతి ఇంట్లో చదువుకునే విద్యార్థుల శాతం పెరగాలని ఈ సృష్టిలో తల్లి ఎంత ముఖ్యమో చదువు కూడా అంతే ముఖ్యమని అన్నారు. అలాగే ఇంటిగ్రేటెడ్ లాంటి స్కూల్స్ ఏర్పాటు చేయడం దేశంలోనే తొలిసారి విద్య వ్యవస్థ మీద ఇంతటి ప్రేమ ఉన్న ముఖ్యమంత్రి మరొకరు ఉండరని అన్నారు. అలాగే ప్రతి పేదవాడు చదువుకొని ఉన్నతమైన స్థానంలో చూడడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు యొక్క ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కార్పోరేషన్ చైర్మన్ మూడ్ నగేష్, వివిధ హోదాలో ఉన్న నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి నాభిశిల అభయాంజనేయ స్వామివారి త్రయాన్నిప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తాటి

**దశ, అశ్వారావుపేట:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మంగలగుట్ట గ్రామంలో శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి బొడ్రాయి నాభిశిల అభయాంజనేయ స్వామివారి త్రయాన్నిప్రతిష్ట మహోత్సవంలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సీతాల పరమేశ్వరి నాభిశిల ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలందరికీ శుభం చేకూర్చాలని, అమ్మవారి ఆశీస్సులతో మంగలగుట్ట గ్రామం సుభిక్షంగా, సుఖశాంతులతో విలసిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులకు రూ.5 వేలు విరాళం అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణ, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, పెనుబల్లి ప్రసాద్, పెనుబల్లి సూర్యనారాయణ, సున్నం నాగేంద్రబాబు, సున్నం సాగర్, రాయల కేదార్, రమణ బాబు, కొండ్రు శ్రావణ్, కోండ్రు చంటి, మడకం దివాకర్, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

